విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 14, జనవరి 2024

అంగన్వాడీ తల్లులపై ఎస్మా చట్ట ప్రయోగం సిగ్గుచేటు

- భగభగ మండే సూర్యుని చూడు...
- అంగన్వాడీల సత్తా చూడు
- 33వ రోజుకు చేరిన ఉద్యమం...
.. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: భగభగమండే సూర్యుని చూడు... అంగన్వాడీ సత్తా చూడు, జజ్జనక జనారే... జగనన్న పరారే నినాదంతో అంగన్వాడీలు తమ సమస్యల పోరాటం కోసం దాదాపు 33 రోజులుగా వివిధ రూపాలుగా తమ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అంగన్వాడీల ఉద్యమానికి ప్రతిపక్ష పార్టీలు తమ మద్దతును తెలియజేస్తున్నారు. అందులో భాగంగా శనివారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఉన్న అంగన్వాడీ ధర్నా కేంద్రానికి టీడీపీ, సీపీఐ పార్టీలు మద్దతు పలికారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ మాట్లాడుతూ.. ఒక మహిళ ఇంటి వద్ద తమ చిన్నారుల అభివృద్ధి కోసం పాటుపడుతుంటే అదే పనిని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు కావలసిన ప్రభుత్వం ఇస్తున్నటువంటి పోషకాహారాలు కానీ తదితర సదుపాయాలను అందిస్తూ ఒక తల్లిగా సమాజంలో సేవ చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకపోగా వారిపై ఎస్మా చట్టం ప్రయోగిస్తూ వారిని భయభ్రాంతులను గురి చేయడం పిరికిపంద చర్య అన్నారు. సంక్రాంతి పండగ దినాన్న దాదాపు లక్షా 6 వేల మంది మహిళలు రోడ్డుపై ఉండడం బాధాకరమన్నారు. సంక్రాంతి పండగ రోజున వారి ఇంటి ముందు ముగ్గులు వేయడం, పిండి వంటలు వండుకొని తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాల్సిన వారు రోడ్డుపై ధర్నా చేయడం చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం గద్దె దిగే కాలం దగ్గర పడిందన్నారు. సంక్రాంతి పండగ లోపు వీరి సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే పండుగ అనంతరం ప్రత్యక్షంగా జనసేన, తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ తదితర వామపక్ష పార్టీలతో వీరి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ధర్నా కేంద్రాల్లో కూర్చోవడం జరుగుతుందన్నారు. సీపీఐ తరఫున అంగన్వాడీలకు తమ పూర్తి మద్దతు తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తే ప్రజలు ఓటు హక్కును ఉపయోగించి సీఎం జగన్‌ని ఇంటికి పంపుతా రని హెచ్చరించారు. అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగిం చిన దాన్ని బేఖాతరు చేస్తూ ఉద్యమిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలో పడింది అన్నారు. సంక్రాంతి పండుగ తర్వాత సిపిఐ అన్ని పార్టీలతో సమన్వయం చేసుకొని సమస్యలు పరిష్కరించేంత వరకు ఉద్యమిస్తుందన్నారు. సమావేశంలో సిపిఐ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున, నగర కార్య దర్శి ఎన్ శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, కృష్ణుడు, మిడిల్ క్లాస్ యూనియన్ కన్వీనర్ చెన్నకేశ వులు, అవినాష్, అంగన్వాడీలు కే.శ్వేతనాగు, వి.పుష్పవతి, బి.లోకమ్మ, ఎస్.లీలావతి, అరుణ్ జ్యోతి, గంగమ్మ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పామిడి: మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం 33వ రోజు శనివారం నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వం బెదిరింపు ధోరణిలో వ్యవహరించడం సరికాదన్నారు. పెండింగ్లో పెట్టిన సెంటర్ అద్దెలు, టీఏ, డీఏ బకాయిలను తక్షణమే చెల్లించాలన్నారు. ఎఫ్.ఆర్.ఎస్ యాప్ రద్దు చేయాలన్నారు. అన్ని కేంద్రాల్లోనూ కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు.నారాయణమ్మ, భారతి, జ్యోతి, యశోద, అనిత, సేకున్ బి, సోఫియా, రజియా, రెహానా, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు కలెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: కలెక్టర్ ఎం.గౌతమి జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలంతా సుఖ సంతోషాలతో, భోగభాగ్యాలతో, సిరి సంపదలతో తుల తూగాలని, భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందంగా జరుపుకోవాలన్నారు. సూర్యు డు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్ర మణం అంటారని, ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారన్నారు. పండుగను మొదటి రోజు భోగి మంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పితృ దేవతలు, దేవుళ్ల పూజ లతో, మూడవ రోజు గోపూజతో మూడు రోజుల పండుగ ఎంతో ఆనందంగా చేసుకోవాలని సూచించారు.

రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు మాటలు

- నిరాధార కథనాలు రాసిన మీడియాపై
పరువు నష్టం దావా వేస్తా : ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



విశాలాంధ్ర-రాప్తాడు: 25 ఏళ్లుగా పరిటాల కుటుంబానికి ప్రజలు ఓట్లు వేస్తుంటే ఎమ్మెల్యేగా ఉంటూ, మంత్రిగా ఉంటూ ఏం చేశారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం అనంతపురం ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిటాల కుటుంబం ఏరోజూ కనీసం ఈ ప్రాంతానికి తాగునీరు తెచ్చే ప్రయత్నం చేయలేదని.. స్థానికుడిని కాబట్టి ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలకు రూ.95 కోట్లతో శాశ్వత నీటి సమస్య తీర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టానన్నారు. చంద్రబాబు ఆత్మకూరు పర్యటనకు వచ్చిన సందర్భంలో తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి రూ.2 వేల కోట్ల ఆస్తులున్నాయని మాట్లాడారని... రూ.50 కోట్లు ఇస్తే చాలు రూ.100 బాండ్ పేపరు మీద రాయిస్తానని.. ఆరోజే చాలెంజ్ చేశానన్నారు. రెండు రోజులుగా ఓ పత్రికలో రూ.500 కోట్లు అని రాశారు... ఆ కోట్లు ఎక్కడికెళ్ళాయి..? చంద్రబాబు తీసుకున్నాడా? లోకేష్ తీసుకున్నాడా అని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలో ఉన్నా ఆత్మకూరు మండలానికి మంచినీరు తెద్దామనే ఆలోచన లేకపోయిందన్నారు. అభివృద్ధి చేయలేదు కాబట్టే 2019లో పరిటాల కుటుంబాన్ని ప్రజలు ఓడించారన్నారు. వారు అధికారం కోల్పోయినప్పటి నుంచి సీఎం జగన్ పై నిందలు వేస్తున్నారన్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన లేబర్ కోసం లోటస్ అనే వ్యక్తికి అగ్రిమెంట్ ప్రకారం రూ.55 లక్షలు అడ్వాన్స్‌గా చెల్లిస్తే పని చేయకుండా పేదల ఇల్లు నిర్మించకుండా లేబర్ వెళ్ళిపోతే ఎలాగని.. అలాంటి వాడితో నేను డబ్బులు డిమాండ్ చేయడమేంటన్నారు. నాపై తప్పుడు ప్రచారం చేసిన ఎల్లో మీడియాపై పరువు నష్టం దావా చేస్తానన్నారు. పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఎక్కడ పోటీ చేయాలో వారికే అర్థం కాలేదన్నారు.

ఎస్మా జీవో కాపీలను కాలువలో కలిపి అంగన్వాడీల నిరసన ..

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడానికి తీసుకొచ్చిన జీవో కాపీలను శనివారం ఉరవకొండ సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలువలో కలిపి అంగ న్వాడీలు నిరసన తెలిపారు. సమ్మె 33వ రోజు కార్యక్రమంలో భాగంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల యొక్క న్యాయమైన సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు కూడా తాము సమ్మె విరమించేది లేదని పేర్కొన్నారు. నిరసన కార్యక్రమంలో సీపీఎం నాయకులు మధుసూదన్, యూనియన్ నాయకులు వరలక్ష్మి, రంగమ్మ, జ్యోతి, జయమ్మ, వెంకటలక్ష్మి, రబియా, గీతా, శివగంగ మస్తానమ్మ,ఎర్రమ్మ పాల్గొన్నారు.

సాగు, తాగు నీరే ప్రాధాన్యంగా పోటీ చేస్తున్నా

అనంతపురం ఎంపీ తలారి రంగయ్య

విశాలాంధ్ర- కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం నియోజకవర్గం లో తాగునీరు, సాగునీరు ప్రజలకు అందించి అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ప్రథమ ప్రాముఖ్యతగా తీసుకొని రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నట్లు అనంతపురం ఎంపీ తలారి రంగయ్య ప్రకటించారు.. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో విలేకరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. 2019 నుంచి తాను అనంత పురం పార్లమెంటు సభ్యుడుగా ఉన్నానని, కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సమస్యలపై దృష్టి సారించలేకపోయానని ప్రస్తుతం తనను పార్టీ ఇక్కడ సమన్వయకర్తగా పంపిందని రాబోవు రెండు నెలల్లో గ్రామ గ్రామాన తిరిగి సమస్యలను గుర్తించి ఎన్నికల్లో తన ప్రత్యేక అజెండాను రూపొందించుకొని ప్రజల వద్దకు వెళ్తానన్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలకు తోడు రాబోయే రోజుల్లో పార్టీ మేనిఫెస్టో కి తోడుగా తన నియోజకవర్గ మేనిఫెస్టో కూడా తయారు చేసుకుని ప్రజల ముందు ఉంచుతారని ఓటు కూడా అభ్యర్థిస్తారని తెలిపారు. ఇందుకు ప్రజల సహకారం మీడియా సహకారం అవసరమని అభ్యర్థించారు. హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా కుందుర్పి బ్రాంచ్ కెనాల్ బీటీపీ డ్యాంకు నీళ్లు ఇవ్వడానికి సాధ్యాసాధ్యాలను అధికారులతో అడిగి తెలుసుకుంటానన్నారు. తాగునీరు, రోడ్ల సమస్య కూడా పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నానని కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో ట్రాఫిక్ సమస్య యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి చొరవ చూపుతున్నట్లు తెలిపారు.

నిజాలను నిర్భయంగా వెలుగులోకి తెచ్చేది విశాలాంధ్ర దినపత్రిక

విశాలాంధ్ర-శింగనమల: నిజాలను నిర్భయంగా వెలుగులోకి తెచ్చి ప్రజల్లో విశాలాంధ్ర పత్రిక ఆదరాభిమానాలు, మన్ననలను చూరగొంటున్నదని ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ పేర్కొన్నారు, శనివారం ఆయన అనంతపురంలోని తన కార్యాలయంలో 2024 సంవత్సర విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ! ప్రజా సమస్యల సాధనకై అనునిత్యం పాటుపడుతూ పేదల పక్షపాతిగా విశాలాంధ్ర నిలిచిందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి రామాంజనేయులు, విశాలాంధ్ర రిపోర్టర్ వరికూటి శంకర్ పాల్గొన్నారు.

యాడికి మండల కేంద్రంలో..

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని సీపీఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ కార్యాలయంలో నూతన విశా లాంధ్ర 2024 క్యాలెండర్‌ను సిపిఐ సీనియర్ నాయకులు సూర్య నారాయణరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, పెద్దవడుగూరు సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ సిపిఐ నాయకులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో విశాలాంధ్ర దినపత్రిక విలేఖరి మహమ్మద్ ఫరూక్, రజాక్ ఆయిల్‌మిల్ యజమాని జూటూరు అబ్దుల్ రజాక్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి వడ్డెరాముడు చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, సర్దార్ అలీ ఆయిల్ మిల్ యాజమాన్యం మహబూబ్ రబ్బాని పాల్గొన్నారు.

జన్ భాగిదరి కార్యక్రమాలు నిర్వహించాలి...

- జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- కలెక్టర్ గౌతమి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: సామాజిక సమతా సంకల్పంలో భాగంగా జన్ భాగిదరి కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సామాజిక సమతా సంకల్పంలో భాగంగా జిల్లాలో జన్ భాగిదరి కార్యక్రమాల నిర్వహణపై అధికారులతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విజయవాడలోని స్వరాజ్ మైదాన్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించ నున్నారన్నారు. ఇందులో భాగంగా ఈనెల 9వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జిల్లాలో వివిధ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అందులో భాగంగా ఈనెల 9వ తేదీ నుంచి ఇప్పటివరకు జిల్లాలోని 663 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో సిటిజెన్ల రిజిస్ట్రేషన్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేయడం, సోషల్ అవేర్‌నెస్ క్యాంపులు, ఫ్లెక్సీ బోర్డుపై సంతకాలు చేయడం లాంటి కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు.. ఈనెల 17వ తేదీన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు సుందరీకరణ మరియు పూలమాల వేయడం చేయాలన్నారు. ఈనెల 18వ తేదీన అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మానవహారాలు ఏర్పాటు చేయాలని, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో మారథాన్ రక్తదాన శిబిరాలు, జిల్లాస్థాయి ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, కలెక్టర్లను రెవెన్యూ భవనంలో జిల్లా సమావేశం నిర్వహించాలన్నారు. 19వ తేదీన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయను న్నారని, కార్యక్రమాన్ని అనంతపురం కలెక్టర్‌లోని రెవెన్యూ భవనంలో నిర్వహించాలన్నారు. ఇందులో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని, అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ జేడీ మధుసూదన్‌రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో సంక్రాంతి కానుకకు ఎగనామం

టీడీపీ మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు

విశాలాంధ్ర- ఆత్మకూరు: వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాలుగన్నరేళ్లలో సంక్రాంతి కానుకకు ఎగనామం పెట్టారని టిడిపి మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు విమర్శించారు. శనివారం ఆయన ఆత్మకూరులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం పెరిగిన ధరలతో కనీసం నిత్యావసర వస్తువులు కొనలేక, సామాన్యుడు సైతం సంక్రాంతి పండుగను చేసుకోలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన సంక్రాంతి, క్రిస్మస్ కానుక లాంటి పథకాలను ఎత్తేసి పేదల కడుపు కొట్టారన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ గద్దెనెక్కిన జగన్ అన్ని వర్గాలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు. సీఎంగా చంద్రబాబు అధికారంలో ఉండి ఉంటే సంక్రాంతి కానుకతో పాటు రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకలను పంపిణీ చేసేవారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటు రూపంలో వైసీపీకి తగిన బుద్ధి చంద్రబాబును సీఎంగా పరిటాల సునీతను ఎమ్మెల్యేగా గెలిపించు కుందామన్నారు. మాజీ కన్వీనర్ అనుమప్ప చౌదరి, బీసీసెల్ ఉపాధ్యక్షుడు రమేష్, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మ, జిల్లా ఎస్టీసెల్ ఉపాధ్యక్షుడు వెంకటేశులు, ఆత్మకూరు గ్రామం అధ్యక్షుడు బొమ్మయ్య, అంకే ఆనంద్, చెన్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీనిధులు దారి మళ్లించడం దుర్మార్గం

రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి
డేగల కృష్ణమూర్తి గుమ్మేపల్లి సర్పంచ్ డేగల లలితమ్మ

విశాలాంధ్ర-శింగనమల : తాజాగా 4రోజుల క్రితం గ్రామాల అభివృద్ధికి కేంద్రం పంపిన 988 కోట్లు రూపాయల నిధులు రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించా లని చూస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి గుమ్మేపల్లి సర్పంచ్ డేగల లలితమ్మ శుక్రవారం ఒక ప్రకటన లో ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాజాగా దొంగిలించిన 600 కోట్ల రూపాయలు 4రోజులలో గ్రామ పంచాయతీల మండల పరిషత్తుల, జిల్లా పరిషత్‌ల ఖాతాల్లో జమ చేయాలనీ లేనిపక్షంలో రాజకీయాలకతీతంగా సర్పంచులు, ఎంపీటీసీలు జడ్పిటిసి లతో కలిసి తాడేపల్లిలోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయాన్ని పంచాయతీరాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వై,వి,బి రాజేంద్రప్రసాద్ ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి ముత్యాలరావు ఆధ్వర్యంలో ముట్టడించి మా తడాఖాను రాష్ట్ర ప్రభుత్వానికి రుచి చూపిస్తామని హెచ్చరమని, రాష్ట్రంలోని 12,918 గ్రామాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం ద్వారా 2022-23వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండవ విడత నిధులు 988 కోట్ల రూపాయలను తాజాగా 4 రోజుల క్రితం సర్పంచులకు, ఎంపిటిసి లకు ,జడ్పిటిసి లకు, ఎంపీపీలకు, జిల్లా పరిషత్ చైర్మన్‌లకు ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినట్లు స్పష్టంగా కేంద్ర ప్రభుత్వ అధికారుల నుంచి సమాచారం తెలిసిందని,కానీ కేంద్రం పంపిన 988 కోట్ల రూపాయలలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 393 కోట్ల రూపాయలు మాత్రమే ఈ రోజు ప్రొసీడింగ్స్ ద్వారా గ్రామ పంచాయతీ పి,ఎఫ్, ఎం, ఎస్ ఖాతాల్లో జమ చేసినది.కానీ మిగిలిన 600 కోట్ల రూపాయలను పంచాయతీలకు ఇవ్వకుండా దారి మళ్లించిందని,. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ దారుణాన్ని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. గతంలో కూడా ఇదే విధంగా 8629 కోట్ల రూపాయలని రాష్ట్ర ప్రభుత్వం దొంగి లించిన విషయం అందరికీ తెలిసిందేనని ఆ 8629కోట్ల రూపాయాలు తిరిగి గ్రామ పంచాయతీలకు ఇవ్వాలని పెద్దఎత్తున ఉద్యమం చేసినా కూడా ఆ నిధులు ఇవ్వకపోగా తాజాగా 600కొట్లు దారి మళ్లించడం దారుణం అన్నారు. తాజాగా దారి మళ్లించిన నిధులు జమ చేసేంతవరకు పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

స్థానికుడికి పట్టం కట్టండి..

రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: 2024 సార్వత్రిక ఎన్నికల్లో కళ్యాణ దుర్గం నియోజక వర్గంలో స్థానికులకు మద్దతు ఇవ్వాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కోరారు. శనివారం ఉదయం 6 గంటలకు కళ్యాణదుర్గంలోని ప్రధాన కూడళ్లలోని టీ స్టాళ్లలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాయదుర్గం నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యేగా ఉంటున్న కాపు రామచంద్ర రెడ్డికి ఆ పార్టీ ఎన్నికల్లో టికెట్ నిరాకరించడంతో కళ్యాణదుర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. తనది బ్రహ్మసముద్రం మండలం నాగిరెడ్డిపల్లి అంటూ కళ్యాణ దుర్గం నియోజకవర్గానికి లోకల్ నేనే అంటూ నినాదిస్తూ ఆకట్టుకుం టున్నారు. ఇటీవల కాంగ్రెస్ సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డిని కలిసి ఆశీర్వాదం తీసుకున్న విషయం తెలిసిందే. రానున్న ఎన్నికల్లో కళ్యాణ దుర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా, స్వతంత్ర అభ్యర్థిగా అన్నది త్వరలోనే ప్రకటిస్తానని తెలిపారు.



చంద్రబాబు నాయుడిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలి

సూపర్ సిక్స్ పథకాల ద్వారా పేదలకు లబ్ధి
అనంతపురం పార్లమెంట్ డాక్టర్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు..

విశాలాంధ్ర-పామిడి : తెలుగుదేశం పార్టీ ప్రకటించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే భాగంగా టీడీపీ అనంతపురం పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు టీడీపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. పామిడి మండలంలోని పి.కొండాపురం గ్రామాల్లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. టీడీపీ అనంతపూర్ పార్లమెంట్ డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమ బిందు మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి తిరుగుతూ మనం చంద్రబాబు నాయుడిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవశ్యకతను, అదే విధంగా సూపర్ సిక్స్ పథకాల ద్వారా వారికి అందే ప్రయోజనాలను తెలియజేశారు. ప్రజల భవిష్యత్తుకు దారి చూపించాల్సిన ప్రభుత్వం. ప్రజల జీవితాలతో ఆడుకుంటోంది. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయి పథకాలన్నీ అమలు కానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, మునీంద్ర, గోవర్ధన, భాస్కర్, లక్ష్మయ్య, అల్లిపిరా, దేవరపల్లి సర్పంచ్ ప్రతాప్, తిరుపాలు, చాగంటి గోవిందరాజులు, రామయ్య, నారాయణ, కదిరప్ప, మనోహర్, ఉమా నాయక్, రాధా, జానకి, అరుణ, మాధవి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

సొంత నిధులతో బ్రిడ్జి పనులు ప్రారంభం ..

విశాలాంధ్ర-కణేకల్లు : మండలంలోని గంగలాపురం గ్రామం రచ్చుమర్రి గ్రామలకు రాకపోకలకు రహదారి దారిలో ఉన్న హెచ్చెల్సీ బ్రిడ్జి గతంలో కూలిపోవడంతో ఏపీఐసీసీ ఛైర్మెన్, నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ మెట్టు గోవిందరెడ్డి తన సొంత నిధులతో శనివారం పనులు ప్రారంభించారు. ఆయన మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి దేవాలయానికి వచ్చిన సందర్భంలో ఆ గ్రామాల ప్రజలు బ్రిడ్జి పనులు ఏర్పాటు చేయాలని కోరగా అడిగిన వెంటనే రాకపోకలకు రహదారిని త్వరలో ఏర్పాటు చేస్తామని ఆయన మాట ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నందున మెట్టు గోవిందరెడ్డికి గంగలాపురం గ్రామం ప్రజలు, రచ్చమర్రి గ్రామప్రజలు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

వైసీపీకి పీఏసీఎస్ డైరెక్టర్, బ్యాళ్ల ప్రసాద్ రాజీనామా

- పార్టీలో విలువ లేకనే..

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణానికి చెందిన వైసీపీ పార్టీ నాయకులు ఉరవ కొండ పిఎసిఎస్ బ్యాంక్ డైరెక్టర్ అయిన బ్యాళ్ల ప్రసాద్ పార్టీకి, డైరెక్టర్ పదవికి రాజీనామా చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జి విశ్వేశ్వరరెడ్డి తనయుడు ఏకపక్ష ధోరణి కారణంగా తాను రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ క్యాడర్‌ను కనీసం గౌరవించడం లేదని పేర్కొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 14, జనవరి 2024

మడకశిర రాజకీయాల్లో

త్రిముఖ పోటీ

- కాంగ్రెస్ నుంచి కరికెర సుధాకర్..
- టీడీపీలో ఈరన్న వర్సెస్ గుండుమల తిప్పేస్వామి
- వైసీపీలో తెరమీదికి శుభకుమార్..
- రసకందాయంలో రాజకీయం

విశాలాంధ్ర గుడిబండ: మడకశిర నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి వైకాపా, టీడీపీ, కాంగ్రెస్ మూడు పార్టీలు నువ్వానేనా అంటూ పోటీపడుతున్నాయి. ఇది ఎస్సీ రిజర్వుడు. 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ మంత్రి రఘువీరారెడ్డి ముఖ్య అనుచరుడు కరికెర సుధాకర్‌ను బరిలో నిలుపు తున్నారు. మడకశిర రాజకీయాల్లో త్రిముఖ పోటీ నెలకొంది. టీడీపీ సీనియర్ నాయకు డుగా ఉంటున్న మద్దనకుంట ఈరన్న 2009లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధాకర్ చేతిలో ఓటమి చెందారు. మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి తెలుగు దేశం పార్టీలో చేరడంతో 2014 ఎన్నికల్లో ఈరన్నకు తొలి విజయం లభించింది. ఈరన్న 2014 ఎన్నికల్లో తన ఎన్నికల అఫిడవిట్‌లో సరైన తన సమాచారం ఇవ్వలేదని వైకాపా నుండి పోటీచేసి ఓటమిపాలైన తిప్పేస్వామి సుప్రీంకోర్టుకు వెళ్ళగా ధర్మాసనం ఈరన్న ఎమ్మెల్యే అనర్హత వేటుతో ఆయన ఎమ్మెల్యే సభ్యత్వం పోగొట్టుకున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే తిప్పేస్వామి అవినీతి, అక్రమాలు చేశాడని వైకాపాకు చెందిన ఐదు మండలాల సీనియర్ వైఎసీపీ నాయకులే ఆయనపై తిరుగుబాటు జెండా ఎగరవేశారు 2024లో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా అసమ్మతి నేతలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపడంతో మడకశిర రాజకీయా లలో గతంలో ఎన్నడూ లేనివిధంగా మూడు పార్టీలు నువ్వా నేనా అంటూ బరిలోకి దిగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రస్తుత ఎమ్మెల్యే తిప్పేస్వామి ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై సందిగ్ధత నెలకొనడంతో వైకాపా శ్రేణులు అయోమయానికి గురవు తున్నారు. ఇటు తెలుగుదేశం పార్టీలో కూడా అభ్యర్థులు పోటీ పడుతుండడంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరికి అవకాశం కల్పిస్తారోనని ఆ పార్టీ శ్రేణులు మదన పడుతున్నారు. వైకాపాలో గతంలో మడకశిర పోలీస్ శాఖలో సిఐగా పనిచేసిన శుభకుమార్ పేరు తెరమీదకి రావడం పట్ల స్థానిక వైకాపా నాయకులు అసమ్మతి వ్యక్తం చేస్తున్నారు. అలాగే స్థానికులకే ఎమ్మెల్యే టికెట్ కేటాయిం చాలని కోరుతున్నారు. తెలుగుదేశం పార్టీలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న వర్సెస్ మాజీ శాసనమండలి సభ్యుడు గుండు మల తిప్పేస్వామి గత మూడేళ్లుగా వర్గాలుగా విడిపోయారు. పార్టీ కార్యకలాపాలు విడివిడిగా చేసుకుంటూ వచ్చారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీడీపీ మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇరువురినీ పిలిపించి రాజీచేసే ప్రయత్నం చేయగా ఆయన ముందు అంతంత మాత్రంగానే రాజీ అయ్యి నియోజకవర్గం విషయానికి వచ్చినప్పుడు తలోదారి అంటున్నారు. ఈక్రమం లో నియోజకవర్గంలో అధిష్ఠానం ఎవరిని బరిలో దించబోతు న్నారోనని కార్యకర్తలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి ముఖ్య అనుచరు లుగా పేర్కొంటున్న జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు మంజునాథ్, డాక్టర్ సెల్ అధ్యక్షుడు కొంకల్లు కృష్ణ మూర్తి ప్రభుత్వ ఉద్యోగి ఉపాధ్యాయుడు గుండ మల భూతన్న పేర్లు తెరమీదకి వస్తున్నాయి. ఇలాంటి సమయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అనుచరులకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తారో... అటు 20 ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పని చేసిన మాజీ ఎమ్మెల్యే ఈరన్నకు అవకాశం కల్పిస్తారో వేచి చూడాలి. అలాగే మాజీ మంత్రి సిడబ్ల్యూసి సభ్యులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మడకశిర నియోజకవర్గంలో ఎలాంటి చక్రం తిప్పుతారో.. లేక వైకాపాలో స్థానికులకు స్థానికేతరులు మధ్య ఏం జరుగుతుందో అనే విషయం చర్చనీయాంశంగా మారింది. త్రిముఖ పోటీలో ఎమ్మెల్యేగా ఎవరికి పట్టడం కట్టబోతారో..?

ఏఐటీయూసీలోకీ మున్సిపల్ కార్మికుల చేరిక

కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలో శనివారం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ఆధ్వర్యంలో పెనుకొండ మున్సిపల్ కార్మికులు దాదాపు 20 మంది ఏఐటీయూసీ కార్మిక సంగంలోకీ చేరారు. అనంతరం వారికీ ఏఐటీయూసీ కండువాలు కప్పి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ఆహ్వానిచ్చారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ జెండాఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలపైన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, వివిధ విభాగల కార్మికులకు సమాన వేతనాలు ఇవ్వాలని, క్లాప్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని, ఏఐటీయూసీ మిగిలిన కార్మిక సంఘాలు ఆందోళన చేస్తే ప్రభుత్వం జీతాలు పెంపు కూ అంగీకరిందని, పూర్తి స్థాయిలో జీవో లు విడుదలచేసి నప్పుడు దే సమ్మె పూర్తిగా విరామిస్తామని తెలిపి విధుల్లోకి వెళ్లడం జరిగిందని, పూర్తి స్థాయిలో సమస్యలు ప్రభుత్వం పరిస్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శ్రీరాములు,పట్టణ కార్యదర్శి వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం మల్లికార్జున, ఆటో యూనియన్ నాయకులు సుధాకర్ రెడ్డి, నారాయణప్ప మహిళ సంఘం వెంకట లక్షమమ్మ, మున్సిపల్ కార్మికులు గజేంద్ర, నరేష్, బావక్క, గంగరత్నమ్మ పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోసం సంతకాల సేకరణ

విశాలాంధ్ర-పెనుకొండ: అంగన్‌వాడీ సమస్యలు పరిష్కారం కోసం 33 రోజుల నుండి నిరవధిక సమ్మెలో భాగంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి శనివారం నుండి కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. 11 డిమాండ్లు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె కొనసాగిస్తాం ఈ సమ్మెలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవిత, సిపిఎం హరి, ఆదిశేషు, ఘనగిరి స్కూల్ కరస్పాండెంట్ ఇలియాజ్, సంతకాలు చేశారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని వారికి మద్దతుగా మేము ఉంటామని తెలిపారు. కార్యక్రమం రమేష్, బాబావలి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు జయమ్మ బావమ్మ సెక్టార్ లీడర్లు మాబునిస, వరలక్ష్మి, శ్యామల గౌరీ, అనిత, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

దున్నపోతు నిద్రలో రాష్ట్ర ప్రభుత్వం..

సిపిఐ మండల కార్యదర్శి శివప్ప..

విశాలాంధ్ర-లేపాక్షి : ఇన్ని రోజులుగా సమస్య పరిష్కరించాలని వివిధ రకాలుగా నిరసన కార్యక్రమాలు అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు నిద్రలో ఉండడం సిగ్గుచేటని సిపిఐ మండల కార్యదర్శి శివప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం తాహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న అంగన్వాడీలకు సిపిఐ తరఫున మద్దతు తెలిపే రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆయన మాట్లాడుతూ న్యాయమైన సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పట్టించుకోకపోవడం మంచిపద్ధతి కాదని సమస్య పరిష్కరించేంత వరకు పోరాటాల ఆగవని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సమాజ శ్రేయస్సు కోసం పాటుపడేవారే నిజమైన పాత్రికేయులు

ఆర్డీఓ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న

విశాలాంధ్ర-ధర్మవరం: సమాజ శ్రేయస్సు కోసమే విధులు నిర్వర్తించువారు నిజమైన పాత్రికేయులని ఆర్డిఓ రమేష్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, డీఎస్పీ శ్రీనివాసులు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ నజీర్ తెలిపారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్లో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా ఉండి, ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే దిశలో సేవలు చేస్తున్న పాత్రికేయుల కృషి అనన్యనీయమని తెలిపారు. బడుగు బలహీన వర్గాల కోసం, ప్రజల సమస్యలు పరిష్కరించుటలో అహర్నిశలు కృషి చేస్తూ, సమాజ అభివృద్ధి కోసం తమ విధులను సేవ రూపంలో నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. జర్నలిజంలో ఎన్ని మార్పులు వచ్చినా సమాజంలో మంచికి దోహదపడాలని తెలిపారు. వార్తల విషయంలో స్పష్టత ఉంటే ప్రజలు, పాఠకుల మన్ననలు తప్పక పొందుతారని తెలిపారు. నూతన కమిటీ గౌరవాధ్యక్షులు విజయ్ భాస్కర్‌రెడ్డి, అధ్యక్షులు మోహన్, ప్రధాన కార్యదర్శి మురళిగౌడ్, కోశాధికారి నాగభూషణం, లీగల్ అడ్వైజర్ భాస్కర్ గౌడ్, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. వీరందరినీ ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వన్టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం, టు టౌన్ సిఐ అశోక్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ మధు సూదన్ రెడ్డి పాల్గొన్నారు.

సబ్సిడీతో టీటీడీ ఆలయ సామగ్రి వితరణ

విశాలాంధ్ర-ధర్మవరం: తిరుమల తిరుపతి దేవస్థానం వారు ధర్మ ప్రచార పరిషత్ ధర్మ ప్రచారంలో భాగంగా ప్రతి గ్రామంలోని దేవాలయాలకు ఆలయ సామగ్రి అయిన మైక్ సెట్, రాతి విగ్రహాలు ఊరేగింపు గొడుగులు పంచలోహ విగ్రహాలు తదితర వాటిని అతి తక్కువ సబ్సిడీతో పంపిణీ చేస్తున్నట్లు టీటీడీ ధర్మచార్యులు వెంకటేష్ పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలోని ఆలయాల్లో ఉదయము సుప్రభాతం సాయంత్రం భక్తి పాటలు వినిపించడానికి అదేవిధంగా భజనలు ఉపన్యాసాలు హరికథలు నిర్వహించడానికి తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఆలయ సామగ్రిని వితరణ చేస్తున్నట్లు తెలిపారు. జనవరిలో కక్కలపల్లి సీతారామస్వామి దేవాలయం టెంటు కొట్టాల పోలేరమ్మ దేవాలయం కాశిరెడ్డి నాయన ఆశ్రమం చెన్నకేశవ స్వామి నామాల గ్రామం పెద్దమ్మ దేవాలయాలకు దరఖాస్తు చేసుకోగా, పరిశీలించిన తిరుమల తిరుపతి అధికారులు ఫిబ్రవరి నెలలో వితరణ చేస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో ఏ దేవాలయానికైనా ఆలయ సామగ్రి కావాల్సి ఉంటే సెల్ నెంబర్ 8688123043 కు సంప్రదించవచ్చునని తెలిపారు.

రంగుల హరివిల్లులే సంక్రాంతి ముగ్గులు..

– ప్రిన్సిపాల్ మల్లికార్జున

విశాలాంధ్ర-ధర్మవరం: రంగుల హరివిల్లులే సంక్రాంతి ముగ్గులు అని, మన సనాతన ధర్మాలను ఆచరించినప్పుడే పండుగకు ప్రాముఖ్యత ఉంటుందని శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బాలికలచే ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయాన్ని న్యాయనిర్ణేతలుగా అధ్యాపకులు వాణి, గంగాదేవిలు వ్యవహరించారు. ముగ్గుల పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ ఘనపరిచిన విద్యార్థినీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రిన్సిపాల్ మల్లికార్జున, కరస్పాండెంట్ జగదీష్ చేతులమీదుగా అందజేశారు. అధ్యాపకులు, కళాశాల విద్యార్థినీలు, బోధ నేతర బృందం పాల్గొన్నారు.

పురంలో ముగిసిన మంత్రి పెద్దిరెడ్డి పర్యటనలు

విశాలాంధ్ర - హిందూపురం: స్థానిక నియోజక వర్గం పరిధిలో గడచిన ఆరు రోజుల నుంచి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిర్వహించిన పర్యటనలు శనివారంతో ముగిశాయి. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో టిడిపి కంచుకోటగానున్న పురంలో, మంత్రి పెద్దిరెడ్డి పర్యటనలు చేసి నియోజక వర్గంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు మనోభావాలు క్రుడీకరించుకొని రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వ్యూహాలకు ప్రతి వ్యూహాలు సన్నద్ధం చెస్తున్నారు. ప్రస్తుతం ఎలాగైన వైకాపా జెండా ఎగుర వేయడమే లక్ష్యంగా సభలు సమావేశాలు నిర్వహించారు. శనివారం చిలమత్తూరు మండలంలోని మొరసల పల్లి, చాగలేరు, పలగలపల్లి, సోమగట్ట, చిలమత్తూరు గ్రామ పంచాయితీలలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్, రాష్ట్ర గనులు, విద్యుత్ మరియు అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీ స్థాయి సమీక్షా సమవేశంలో, ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, హిందూపురం ఇంచార్జ్ టి యన్ దీపిక, ఎంపి అభ్యర్థి శాంతి, చౌళూరు మధుమతిరెడ్డి పాల్గొన్నారు. చాగలేరు గ్రామ పంచాయితీలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని గ్రామ సచివాలయాల ద్వారా ప్రజల ఇంటివద్దకు సేవలను, పథకాలను అందిస్తూ అన్ని వర్గాల సాధికారత దిశగా పాలన సాగిస్తున్న నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి యని, రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ఇదేవిధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా చేరాలంటే మరొక్కసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, కార్యకర్తలు అందరూ ఈ దిశగా పార్టీ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పుట్టపర్తి శాసన సభ సభ్యులు దుద్దెకుంట శ్రీధర్ రెడ్డి, హిందూపురం నియోజక వర్గ సమన్వయకర్త దీపిక, హిందూపురము పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు, చైర్ పర్సనలు, స్థానిక జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, వై.యస్. ఆర్.సి.పి సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో లారీ డ్రైవర్ ఆత్మహత్య

విశాలాంధ్ర-పెనుకొండ: మండలంలోని మడకశిర రోడ్డులోని సుంకులమ్మ గుడి వద్ద శుక్రవారం రాత్రి సంతోష్ సాలయన్(45) తండ్రి యాదవ సాల్య. ఇతను స్వగ్రామం మంగళూరు ఇతను ఆన్‌లైన్‌లో గేమ్ లాడి దానికి బానిస అయ్యి అప్పులు ఎక్కువ ఇబ్బందులు ఎక్కువగా ఉన్నందున మంగళూరు నుంచి తాడిపత్రికి వెళ్లి లారీ సరుకు అన్‌లోడు చేసి తిరిగి మంగళూరుకు వెళ్తుండగా సుంకులమ్మ గుడి వద్ద జీవితంపై విరక్తి చెంది సుంకులమ్మ గుడి దగ్గర రోడ్డు కుడివైపున ఉన్న కానుగ చెట్టు లైలాన్ తాడుతో ఉరి వేసుకుని చనిపోయాడు. లారీ క్లీనర్ సునీల్‌కుమార్ ఫిర్యాదు మేరకు పెనుకొండ ఎస్సై రాజేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్ప చెప్పామని ఎస్సై తెలిపారు.

ఉషశ్రీ చరణ్ రెడ్డికి గ్రామ గ్రామాన ఘన స్వాగతం

విశాలాంధ్ర-గోరంట్ల: దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధి చూసి ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఉషమ్మను గెలిపించాలని ఉషశ్రీ చరణ్ రెడ్డి గోరంట్ల మండలంలో మూడవ రోజు శనివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు, మండలంలోని మల సముద్రం పంచాయతీలో గల జక్కసముద్రం, మల సముద్రం, పూల చెట్ల పల్లి బూదిలి వాండ్లపల్లి తదితర గ్రామాలలో పర్యటిస్తూ గడపగడపకు వెళుతూ ఆప్యాయంగా పలకరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు, అలాగే గతంలో జరగని అభివృద్ధి, సంక్షేమం, రాష్ట్ర భవిష్యత్తు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని యధావిధిగా సంక్షేమ పథకాలు అమలు జరగాలన్న గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ యధావిధిగా కొనసాగాలన్న, ప్రజల వద్దకే పాలన అందించాలన్న వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని అభ్యర్థించారు. మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప సోదరులు గజమాలతో సత్కరించారు, కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు గంపల రమణారెడ్డి, ఎంపీపీ ప్రమీల మూర్తి, జడీటీసీ పాలే జయరాం నాయక్, వైస్ ఎంపీపీ నాగ భూషణ్ రెడ్డి, పాటూరి శంకర్ రెడ్డి, పోతుల రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయుటలో వాసవి క్లబ్ ఎల్లప్పుడూ ముందంజ

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలకు సేవ చేయుటలో వాసవి క్లబ్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని మాజీ వాసవి క్లబ్ డైరెక్టర్లు కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు, దేవతా కృష్ణమూర్తి, అంబటి బద్రీనాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వాసవి దేవాలయంలో ఇంటర్నల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దేవత నాగ సత్య శ్రీనివాస్, జోనల్ చైర్మన్ రెడ్డి వంశీ రామ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్-2024 నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ నూతన కమిటీలో అధ్యక్షులుగా మోకా రవికుమార్, కార్యదర్శిగా ఎమ్మెస్. వినయ్, కోశాధికారిగా కాకుమాని వెంకట సాయి లను ఎంపిక చేసి అధికార పూర్వకంగా ప్రకటించారు. అనంతరం దేవత నాగ సత్య శ్రీనివాస్ రెడ్డి వంశీరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే వాసవి క్లబ్ వివిధ సేవా కార్యక్రమాలను చేయుటలో ముందంజలో ఉందని, నూతన కమిటీ కూడా ధర్మవరం పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించి, పేద ప్రజలకు సేవ చేయాలని వారు తెలియజేశారు. తదుపరి నూతన కమిటీ వారిచే ప్రతిజ్ఞ తో కూడిన ప్రమాణ స్వీకారోత్సవమును నిర్వహించారు. నూతన కమిటీగా ఏర్పడిన మోకా రవికుమార్, వినయ్, కాకుమాని వెంకట సాయి మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ క్లబ్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్ నూతన కమిటీ పేరిట ప్రత్యేక పూజలను అర్చకులు ద్వారా నిర్వహించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నేడు గోదాదేవి కల్యాణ మహోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఆదివారం ఉదయం పది గంటల నుండి శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి శ్రీ గోదాదేవి వార్ల కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రమణ్యం, ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా దాశెట్టి పద్మావతి, దాశెట్టి సుబ్రహ్మణ్యంలు వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కళ్యాణ వేడుకలు శాశ్వత దాతల చందా సహకారంతో జరుపుతామని తెలిపారు. అర్చ కులు కోనేరా చార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ లచే వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ తిరుమల-తిరుపతి సాంప్రదాయ పద్ధతిలో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ వైస్ చైర్మన్ కుందా చౌడయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ముందుతరాలకు అందించాలి..

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: భారతీయ సంస్కృతి సాంప్రదాయా లను ముందు తరాలకు తప్పక అందించాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, భార్య ఛాయాదేవి తెలిపారు. ఈ సందర్భంగా దంపతుల, జనసేన పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న జనసేన పార్టీ కార్యాలయ ఆవరణంలో మహిళలకు ముగ్గుల పోటీలను వారు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో జడ్జీలుగా హరిత, ప్రసన్న, లతా దేవి, దుర్గ, వీర నారాయణమ్మలు నిర్వహించారు. ఈ ముగ్గులు వేయడానికి వందలాది మంది మహిళలు ఈ పోటీల్లో పాల్గొన్నరు. ముగ్గుల పోటీలు పూర్తి కావడంతో గంగిరెద్దులతో ఆటలు ఆడించారు. ఇలాంటి ముగ్గుల పోటీల నిర్వహణ పట్ల మహిళలు ఎంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతిభ ఘనపరిచిన ముగ్గుల పోటీల్లో ప్రథమ విజేతగా ప్రసన్నలక్ష్మి-రూ.5,016, ప్రత్యేక బహుమతి విజేతగా పద్మావతి రూ.5,016, ద్వితీయ బహుమతి విజేతలు సౌజన్య, సాయి సుష్మ, శ్రీదేవి, మణిమాలలకు ఒక్కొక్కరికి రూ.2,016, తృతీయ బహుమతి విజేతలుగా నాగజ్యోతి చంద్రకళ జయశ్రీ భాగ్యలక్ష్మి నారాయణమ్మ రేణుక ప్రియాంక ఉమా మహేశ్వరి భవాని మానసలకు రూ.1,016లు చొప్పున నగదు బహుమతులను దంపతులు చేతుల మీదుగా అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు క్యారీబాక్స్, జాకెట్ పీసు, పసుపు కుంకుమలను అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ వీర మహిళలు తెలుగు మహిళలు మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్తా శ్రీనివాసులు రూరల్ కన్వీనర్ నాగ సుధాకర్ రెడ్డి బత్తలపల్లి మండల కన్వీనర్ పురంశెట్టిరవి, ముదిగుబ్బ మండల కన్వీనర్ గుర్రం జైచంద్ర, నాయకులు కోటిరెడ్డి, రాజారెడ్డి, అద్దగిరి శ్యామ్ కుమార్, గొట్లురూ జీవి, కోటికి రామాంజి, ప్యాదిండి వెంకటేష్, జయ రామిరెడ్డి, కడపల సుధాకర్ రెడ్డి, రాజేష్, ధారా, గంగాధర్, చిలకం సుధాకర్‌రెడ్డి, భాషా పాల్గొన్నారు.

15 నుంచి పాలాభిషేకం వేడుకలు..

శ్రీ చౌడేశ్వరీ దేవి ఆలయ అభివృద్ధి సంఘం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని తొగట వీధిలో గల శ్యాంత కళ శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఈనెల 15వ తేదీ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పాలాభిషేకం వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బివి రమణ, బండి నాగరాజు, సిరివెళ్ల రాధాకృష్ణ, మామిళ్ల అశ్వత్థ నారాయణ కోశాధికారి దాసరి వెంకటేశులు (చిట్టి) తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉదయం నుండి మధ్యాహ్నం వరకు భక్తాదులు తెచ్చిన పాలతో స్వయంగా అమ్మవారికి పాలాభిషేకం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఆలయ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ప్రతినెల ఉచిత వైద్య శిబిరంలో ఉచిత వైద్య చికిత్సలతో పాటు నెలకు సరిపడా మందులను కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల అనాధలకు, ఒంటరి మహిళలకు, వృద్ధులకు 200 రూపాయలు చొప్పున 150 మందికి దాతల సహాయ సహకారములతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి పలు సేవా కార్యక్రమాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తున్న దాతలు అందరికీ కూడా వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉద్యోగికి నిబద్ధత ఎంతో అవసరం..

ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి ఉద్యోగికి నిబద్ధత ఎంతో అవసరమని ధర్మవరం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం ఆర్టీసీ డిపోలో ఆదర్శ ఉద్యోగుల అభినందన సభను నిర్వహించారు. ఈ సభలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు నగదు బహుమతిని డిపో మేనేజర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఆర్టీసీ డిపో వెనుక ఉద్యోగుల శ్రమ, తపన, పట్టుదల ఉంటేనే ఆర్టీసీ డిపోలు ఆదాయానికి నోచుకుంటాయని తెలిపారు. ప్రయాణికులే మన దేవుళ్ళు అన్న స్ఫూర్తితో ప్రయాణికుడికి సేవా భావంతో కూడిన సర్వీసును అందించాలని తెలిపారు. అప్పుడే ప్రయాణికుడు ఆర్టీసీ సంస్థ పట్ల గౌరవ మర్యాదలతో మెలుచుకుంటారని తెలిపారు. ఈ పీకే తేవడంలో ఐదు మంది కండక్టర్లు, అదేవిధంగా కేఎంపిఎల్ తెచ్చి, డీజల్ ను ఆదా చేసి,సంస్థకు ఆదాయాన్ని తెచ్చిన ముగ్గురు డ్రైవర్లు ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నగదు బహుమతి పొందిన వారిలో డ్రైవర్లు బి. అంజనేయులు, ఎం. నారాయణ, వి. అంజనేయులు కాగా, కండక్టర్లలో పి.రామ్మోహన్, కె.మధుసూదన్, డివి. ప్రసాద్, సివిఆర్ రెడ్డి, ఎస్.ఎస్.శ్రీనివాసులు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ వెంకటేశులు, ఏఈ సికిందర్, టిఐ-3 శ్రీరాములు, ఏడిసీలు- ఎంసీ జి రావు, మల్లికార్జున, యూనియన్ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 14,జనవరి 2024

రహదారి మూత.. ప్రజలకు ఇక్కట్లు

రోడ్డుపై వైకాపా సభా వేదిక

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్ : మండల కేంద్రంలో పల్లె బాట పేరుతో వైకాపా ప్రజాప్రతినిధులు నాయకులు చిలమత్తూర్ ప్రధాన రహదారిలో కొడికొండ చెక్పోస్ట్ నుంచి హిందూపురం వెళ్లే మార్గం పై ఏర్పాటుచేసిన బహిరంగ సభ కోసం శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ రహదారిని పూర్తిగా మూసివేశారు. గ్రామంలోకి వెళ్లే దారుల్లో కూడా పోలీసులు అడ్డగిస్తూ వాహన రాకపోకలు నిలువరించటంతో ప్రజలు అవస్థలు ఎదుర్కొన్నారు. బహిరంగ సభకు పెద్దఎత్తున మహిళలను తరలించారు. సభ మధ్యలోనే మహిళలు ఇళ్లకు వెళుతుండగా పూర్తయ్యేవరకూ ఉండాలని వెలుగు సీసీలు, యానిమేటర్లు వారిని బతిమలాడటం కనిపించింది. సమావేశం జరుగుతున్న సమయంలో ప్రజలు అసహనానికి గురయ్యారు. ఉదయం నుంచి రహదారిని పూర్తిగా మూసివేయడంతో హిందూపురం బాగేపల్లి వైపు వెళ్లే వాహనాలు , ప్రయాణికులు దారి మళ్లింపు చర్యలు వలన పలు రకాలుగా ఇబ్బందులు పడ్డారు, ముఖ్యంగా సంక్రాంతి పండగ సందర్భంగా వారపు సొంత శనివారం కావడంతో అన్ని గ్రామాల నుండి విరివిగా ప్రజలు హాజరయ్యారు దీంతో మండల కేంద్రంలో రద్దీ నెలకొంది, అదే తంతుగా పల్లెబాట కార్యక్రమంలో భాగంగా మంత్రి పెద్దారెడ్డి మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేయడంతో స్థానిక నాయకులు ఉదయం నుండి సాయంత్రం 4 గంటల వరకు రహదారిని నిర్బంధించడంతో పలు రకాలుగా ప్రయాణికులు,పాదచారలు, ద్విచక్ర వాహనదారులు, దినచర్యగా వచ్చిపోయే వాహనాలు , వారపు సంతలో వ్యాపారస్తులు ఇబ్బందులు పాలైన సంఘటనలు చోటుచేసుకున్నాయి.

అక్రమ ఆయుధాలు కలిగిన ముగ్గురు యువకులు అరెస్ట్

విశాలాంధ్ర-కదిరి: అక్రమంగా కర్ణాటక మద్యం అక్రమ ఆయుధాలు కలిగిన ముగ్గురు యువకులను అరెస్ట్ చేసినట్లు సీఐ నారాయణ రెడ్డి తెలిపారు. పాత మర్డర్ కేసు, గంజాయి కేసులలో ముద్దాయిలుగా ఉండి, రౌడీ షీటర్లుగా నమోదు అయిన వారి ప్రవర్తనలో మార్పు రాకుండా ఎక్కడో ఒక చోట నిరంతరము గొడవలు చేస్తున్న వీరిని యస్ఐ బాబ్జాన్ సిబ్బంది కలిసి మదనపల్లి రోడ్ భారత్ పెట్రోల్ బంక్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా 1) షేక్ ఖాజా వలి(30), గజ్జలరెడ్డి పల్లి షేక్ వలి బాషా(23)పటాన్ ముజాహిద్దిన్ ఖాన్ (23) సోదా చేయగా, వీరి వద్ద మూడు కేసుల కర్ణాటక మద్యము (288) 90 ఎంఎల్ టెట్రా ప్యాకెట్స్, మద్యము కొనుగోలుకు ఉంచుకున్న రు. 2,01,000/-ల నగదును, ఒక పల్సర్ మోటార్ సైకిల్ ను స్వాధీనము చేసుకొని, అంతే కాకుండా మద్యము తరలించే సమయములో మార్గమధ్యములో ఎవరైనా ప్రశ్నించినా అడ్డువచ్చినా, వారి బెదిరించేందుకు లేదా చంపేందుకు వారి వద్ద ఉంచుకున్న మూడు కత్తులను కూడా స్వాదీనము చేసుకొని వారిని అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ రిమాండు విధించడముతో ముద్దాయిలను సబ్ జైలుకు తరలించినట్లు సిఐ నారాయణరెడ్డి తెలిపారు.

కియా నుంచి అధునాతన కాంపాక్ట్ ఎస్యూ

విశాలాంధ్ర-అనంతపురం : భారతదేశపు అగ్రగామి ప్రీమియం కార్మేకర్ కియా, దాని అత్యంత ప్రీమియం కాంపాక్ట్ ఎస్యూ న్యూ సోనెట్ను దేశవ్యాప్తంగా 7.99 లక్షల (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమయ్యే ప్రత్యేక ప్రారంభ ధరతో పరిచయం చేసినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కియా ఇండియా చీఫ్ సేల్స్ అండ్ బిజినెస్ స్ట్రాటజీ ఆఫీసర్ మిస్టర్. మ్యూంగ్ "సిక్ సోన్" మాట్లాడుతూ, 'మేము మరోసారి కాంపాక్ట్ ఎస్యూ సెగ్మెంట్ను కొత్త సోనెట్ను పరిచయం చేయడం ద్వారా ప్రీమియమ్ చేస్తున్నామన్నారు. ఇందులో 10 స్వయంప్రతిపత్త ఫీచర్లతో అత్యుత్తమ అదాస్ బలమైన 15 హై-సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయనీ, ఈ వాహనం 70కి పైగా కనెక్ట్ చేయబడిన కార్ ఫీచర్లను కలిగి ఉందన్నారు. డిసెంబర్ 2023లో ఆవిష్కరించబడింది, యొక్క రెండవ అత్యధికంగా అమ్ముడైన ఆవిష్కరణ యొక్క ఈ తాజా పునరావృతం 25 భద్రతా లక్షణాలను కలిగి ఉందనీ వివారించారు. సెగ్మెంట్ లో అత్యంత కనెక్ట్ చేయబడిన కారుగా గర్వంగా నిలుస్తుంది, ఆనందించే హింగ్లీష్ కమాండ్లు, సరౌండ్ వ్యూ మానిటర్ వంటి ఫ్యూచరిస్టిక్ ఫీచర్లను కలిగి, ఉత్తమమైన కాంపాక్ట్ ఎస్యూ డ్రైవింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడ్డాయన్నారు.

మహా యజ్ఞంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర - ఎన్పికుంట : కోట్లాది మంది భారతీయుల ఆరాధ్యదైవం శ్రీరాముని జన్మస్థానం అయోధ్యా నగరంలో అతిరథ మహారథుల సమక్షంలో ఈ నెల 22 న అయోధ్య నగరంలో నూతనంగా నిర్మించిన అధ్యాయం శ్రీరామ భవ్య మందిర నిర్మాణం ప్రారంభిస్తున్న సందర్భంగా మండలంలోని అన్ని ఆలయాలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకై ప్రతి ఒక్క భారతీయుడు కృషి చేయాల్సిన అవసరం ఉందని బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బాబ్జాన్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని ధనియాన్ చెరువు బైరేశ్వర స్వామి ఆలయంలో ఆలయ పరిసరాలను శుభ్రం చేసి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య నగరంలో జరగనున్న మహా యజ్ఞం కార్యక్రమాన్ని విజయవంతంగా జరిగే విధంగా చూడాలంటూ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలను, ఆలయ పరిసరాలను శుభ్రం చేసే మహా యజ్ఞంలో ప్రజలందరూ భాగ స్వాములు ఉంటూ పాలుపంచుకోవడానికి కృషి చేయాలన్నారు.మండల అధ్యక్షులు ఎన్ చంద్రమోహన్ రెడ్డి, మైనార్టీ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ బాబ్జాన్, సీనియర్ నాయకులు రవీంద్ర , మండల ప్రధాన కార్యదర్శి చలపతి, మండల యువమోర్చా నాయకులు కే మహేశ్వర, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నీటి అవగాహనే రాయలసీమకు రక్ష

విశాలాంధ్ర-రొద్దం : మండల పరిధిలోని కోగిర గ్రామంలో శనివారం రాయలసీమ విద్యావంతుల వేదిక మరియు రాయలసీమ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నీటి అవగాహనే రాయలసీమకు రక్ష పుస్తక ఆవిష్కరణ సభ నిర్వహించబడింది. ఈ సభకు హరి కన్వీనర్ అధ్యక్షత వహించారు . ముఖ్య వక్తలుగా రాష్ట్ర పట్టు రైతు సంఘం అధ్యక్షులు ధనాపురం వెంకట్రామ రెడ్డి , కోగిర జయచంద్రారెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా ధనాపురం వెంకట్రామారెడ్డి మాట్లాడుతూ రాయలసీమ నీటివాటా కోసం సీమరైతాంగం ప్రశ్నించాలని కోరారు. పాలకులు ఓట్లు వేయించుకోవడంలో సీమ వాసులను వాడుకుంటారు కానీ సాగునీటి విషయంలో మాత్రం వివక్షతతో చూస్తున్నారని అన్నారు. రాజకీయకీయలకు అతీతంగా రైతులు ఐక్యమై పాలకులను ప్రశ్నించాలని సీమ సాగునీటి హక్కులనుసాధించుకోవాలన్నారు. హరి మాట్లాడుతూ రాయలసీమ సాగునీటి సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథ రామ్ రెడ్డి వ్రాసిన నీటి అవగాహనే రాయలసీమకు రక్ష పుస్తకం రాయలసీమకు గల నీటి హక్కులపై శాస్త్రీయమైన అవగాహన కలిగిస్తుందని ప్రతి రైతు తప్పనిసరిగా చదవాల్సిన పుస్తకమని తెలిపారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల్ని పూర్తి చేయాలనీ డిమాండ్ చేసారు. కోగిర జయచంద్ర రెడ్డి మాట్లాడుతు రైతులందరూ సమైక్యంగా సీమకు రావాల్సిన నీటి వాటానుసాధించుకోవాలన్నారు. సీమవాసులు రాళ్లుగా మిగిలిపోకుండా ఆలోచనల్లో మార్పు చేసుకొని చైతన్యంతో పాలకులను ప్రశ్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాయలసీమ విద్యావంతుల వేదిక సభ్యుడు రాజశేఖర్ ప్రసంగించారు. ఈ సభకు కోగిర గ్రామ ప్రముఖులు , రైతులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఈడిగ సాధికార కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-పామిడి: టీడీపీ అనంతపురం పార్లమెంట్ కేంద్ర కార్యాలయం నందు పార్లమెంట్ అధ్యక్షులు కాలువ శ్రీనివాసులు మరియు రాష్ట్ర ఈడిగ సాధికార కమిటీ అధ్యక్షులు అమర్ నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఈడిగ సాధికార కమిటీ సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా గొల్లపల్లి నాగరాజు గౌడ్ నార్పల, ఉపాధ్యక్షులుగా గాదిలింగప్ప గౌడ్ పామిడి ఎన్నికై ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సింగనమల నియోజకవర్గం ఐటీడీపీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ గౌడ్,గుంతకల్లు నియోజకవర్గం ఐటీడీపీ ఉపాధ్యక్షులు నరేష్ గౌడ్, ధను గౌడ్, నరసింహులు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: నిరుపేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. సీఎం సహాయ నిధి పథకం కింద మంజూరైన ఆర్థిక సాయం చెక్కులను శనివారం మాజీ ఎమ్మెల్యే పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందించారు. ఉరవకొండ పట్టణానికి చెందిన దివంగత వైస్సార్సీపీ నాయకుడు బ్యాంక్ ఓబులేసు భార్య రాజేశ్వరికి రూ.2 లక్షలు, పిచ్చికుంట్ల ఉలిగమ్మకు రూ.3.40 లక్షలు, కూడేరు మండలం కలగళ్ల గ్రామానికి చెందిన శ్రీదేవికి రూ.65 వేలు, బెలుగుప్ప మండలం అంకంపల్లి గ్రామానికి చెందిన గొల్ల లక్ష్మీకి రూ.1.60 లక్షలు మంజూరైన చెక్కలను లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పేదరికంతో ఉన్నవారు అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు వీరన్న, బసవరాజు, ఏసీ ఎర్రిస్వామి, వన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమానికి కేంద్రం పెద్దపీట

విశాలాంధ్ర-లేపాక్షి : దేశంలోని నిరుపేద ప్రజల సంక్షేమానికి ఎన్నో పథకాలు తీసుకొచ్చి ప్రజలకు సేవలు అందిస్తూ కేంద్రం నిరంతరం సంక్షేమానికి పెద్దపీట జరుగుతుందని వికసిత్ భారత్ యాత్ర జిల్లా కన్వీనర్ మేడకుర్తి హరి, పేర్కొన్నారు. మండలంలోని చోళ సముద్రం, బిసలమానేపల్లి లో శనివారం సర్పంచ్ నాగేంద్ర అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా మేడకుర్తి హరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశం లో గల ప్రతి ఒక్కరికీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశ వ్యాప్తంగా వందలాది సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత బీజేపీ దే అని తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో ప్రతి పంచాయితీ లో ఉన్న లబ్ధిదారులకు పథకాలు అధికారులు అందజేస్తున్నారా లేదా అన్న విషయం ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకోవడం కోసమే అని తెలిపారు. ఉప సర్పంచ్ చంద్ర, ఈవో ఆర్ డి శివన్న, ఏవో శ్రీలత గారు వైద్య శాఖ అధికారులు సుబ్రహ్మణ్యం,సెక్రెటరీ నాగేంద్ర , కేవెల్ బద్రి ,మండల అధ్యక్షుడు నరసింహమూర్తి, రవితేజ రెడ్డి, గిరింద్ర నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

వీరభద్రుడి ఆలయానికి ఫ్యాన్లు వితరణ

విశాలాంధ్ర-లేపాక్షి: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శిల్పకళాక్షేత్రం లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయంకు చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పిడి మొరార్జీ యాదవ్ మూడు . ఫ్యాన్లను శనివారం ఉదయం దేవాదాయ శాఖ సిబ్బందికి అందజేసారు. పర్యాటకులను, భక్తులను దృష్టిలో వుంచుకుని ఈ ఫ్యాన్లు వితరణ చేసినట్టు దాతలు పేర్కొన్నారు. ఫ్యాన్లను వితరణ చేసిన దాతలకు దేవాలయ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-ఎన్పి కుంట: నంబుల పూలకుంట మండల కేంద్రంలోని నడిమి బోటు కొండపై నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వైకుంఠ నారాయణ స్వామి ఆలయం అభివృద్ధికి శనివారం పెడబల్లి గ్రామానికి ప్రముఖ పారిశ్రామికవేత్త హరీష్ రెడ్డి రూ.10 వేలను విరా ళంగా అందజేశారు. వైకుంఠ నారాయణస్వామి ఆలయ నిర్మాణానికి వైకుంఠ నారాయణ స్వామి సేవా ట్రస్టు సభ్యులు విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వివరించారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని పెడబల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త హరీష్రెడ్డి రూ.10వేలు విరాళం అందజేసి, ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రముఖ పారిశ్రామికవేత్త హరీష్రెడ్డి తెలియ చేసినట్లు వైకుంఠ నారాయణస్వామి సేవా ట్రస్ట్ సభ్యులు తెలిపారు. మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబోతున్న వైకుంఠ నారాయణస్వామి ఆలయం నిర్మాణానికి వివిధ గ్రామాల పెద్దలు, రైతులు,నాయకులు మండల వాసులు ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేయాలని వైకుంఠ నారాయణస్వామి సేవా ట్రస్ట్ సభ్యులు కోరారు. కార్యక్రమంలో మహేశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, విశ్వనాథరెడ్డి వైకుంఠ నారాయణస్వామి సేవా ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఇందులో కుష్టు మరియు అందత్వ నివారణ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ దేవసాగర్ మాట్లాడుతూ కుష్టి వ్యాధి పై ఎలాంటి అపోహలు వ్యాప్తి చెందకుండా, ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు, ఆయన శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గత నెల 27వ తేదీ నుంచి ఈ నెల 12వ తేదీ వరకు జరుగుతున్న లెప్రసీ వ్యాధి నిర్ధారణ సర్వే కార్యక్రమం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు, సర్వేలో గుర్తించిన అనుమానిత కేసుల వివరాలు వాటి నిర్ధారణను పరిశీలించి, ప్రస్తుతం మండలంలో చికిత్స పొందుతున్న నాలుగు కేసులు యొక్క వివరాలు తెలుసుకున్నారు,కుష్టు వ్యాధిని సకాలంలో గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యం బారిన పడకుండా కాపాడగలమని ఆయన సూచించారు, కుష్టు వ్యాధిపై ఎలాంటి అపోహలు చెందకుండా వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు, డాక్టర్ మాట్లాడుతూ ప్రజలకు కుష్టు వ్యాధిపై పూర్తి అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు,ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టు వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ తిప్పయ్య, ముదిగుబ్బ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర, మండల కేంద్ర హెల్త్ సూపర్వైజర్ భాస్కర్ రెడ్డి, ఫార్మసిస్ట్ దీప్తి,తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటనకు గ్రామాల్లో ఘన స్వాగతం

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా మండల లో శనివారం రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి పెనుగొండ నియోజకవర్గం ఉష శ్రీ చరణ్ దొడగట్ట, రెడ్డిపల్లి పంచాయతీలలో ప్రజలు హారతులతో పూల వర్షం కురిపిస్తూ బాణసంచా పేర్చుతూ డప్పుల వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఆమె సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తూ ప్రజలతో మమేకమయ్యారు. రెడ్డిపల్లి పంచాయతీలలో గోనీమేకలపల్లి స్వర్గీయ కృష్ణారెడ్డి కుమారు వినయ్ కుమార్ రెడ్డి ఇంటి ఆవరణంలో భోజనాలు ఏర్పాటు చేయగా రెడ్డిపల్లి పంచాయతీలో ప్రజలు నాపై ప్రజలు ఆదాభిమానులు చూపించారని, నేను పర్యటించిన అన్ని గ్రామాల్లో ప్రజలు నాపై అభిమానులు, జగనన్న పై ఉన్న అభిమానమే నాకు ఏ గ్రామం పోయిన ఘన స్వాగతం పలుకుతున్నారని విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, పెద్దయిత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ పోస్టర్లు విడుదల

- సామాజిక న్యాయానికి సీఎం జగన్ పెద్దపీట
- ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఈనెల 19న విజయవాడలో జరిగే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సంబంధించిన పోస్టర్లను శనివారం వైసీపీ నియోజకవర్గ ఎస్సీ విభాగం నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గంలోని ఐదు మండలాల వైస్సార్సీపీ ఎస్సి సెల్ అధ్యక్షులు మీనుగా ఎర్రిస్వామి, మల్లప్ప, ఉమా శంకర్, జగదీశ్, సంగప్ప, వీరాంజినేయులు,బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏసీ ఎర్రిస్వామి, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు,ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి సుంకన్న, కూడేరు వైస్ ఎంపీపీ సుబ్బమ్మ, తదితరులతో కలిసి మాజీ ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. భారతదేశానికి దిక్సూచి, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని విజయవాడలోని స్వరాజ్య మైదానంలోఈ నెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించనున్నారని, ఈ కార్యక్రమానికి కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రజలందరూ స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. 404 కోట్ల రూపాయలతో రూపుదిద్దుకున్న అంబేద్కర్ స్మృతి వనంలోని మూడు వేల మంది కూర్చోగలిగే మల్టీ కన్వెన్షన్ హాల్, 2 వేల మంది ఆసీనులు కాగల ఓపెన్ థియేటర్, బుద్దిస్ట్ మెడిటేషన్ హాల్, ఫౌంటెన్లు, పార్కు వంటి అన్ని రకాల సదుపాయాలతో జాతి గర్వించేలా అంబేద్కర్ విగ్రహాన్ని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేవలం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల వారికి మాత్రమే సంబంధించిన వ్యక్తి కాదని, దేశంలోని ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ విగ్రహావిష్కరణకు ఉరవకొండ నియోజకవర్గం నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ఎస్సి నాయకులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన ఎస్సి నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలో పెన్నాహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీవారి పల్లకి ఉత్సవం కార్యక్రమం శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దిన పల్లకిలో కొలవ దీర్చి ఆలయము చుట్టూ ప్రదక్షణ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విజయ్ కుమార్,అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేకాటరాయుల్లు అరెస్ట్ నగదు బైకులు స్వాధీనం

విశాలాంధ్ర-శింగనమల : అనంతపురము ఎస్పీ ఆదేశాల మేరకు, అనంతపురము రూరల్ డిఎస్పీ పరివేక్షణ లో, శింగనమల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉత్తరువుల మేరకు శింగనమల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యం.చంద్ర శేఖర్ ముందస్తు సమాచారం మేరకు ఎస్సై సిబ్బందితో కలిసిశింగనమల మండలం, ఆకులేడు గ్రామ శివారుల్లో పేకాట ఆడుతున్న పేకాట ఆడుతున్న ఐదు మంది వ్యక్తులను పట్టుకొని వారి నుండి .17040/- రూపాయలు, 4 మోటార్ సైకిల్, 5 సెల్ ఫోన్లు స్వాదినం చేసుకొని కోర్టులో హాజరు పరిచామని ఎస్సై ఎం చంద్రశేఖర్ తెలిపారు,

చర్చల పేరుతో కాలయాపన

సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు ఎస్. లోకేష్

విశాలాంధ్ర-డి. హీరేహాల్ : మండల కేంద్రంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శనివారం కూడా కొనసాగింది. 33వ రోజులో భాగంగా జగన్ ఫోటో పెట్టి అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలని భజన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం లోకేష్ మాట్లాడుతూ 33వ రోజు కూడా సమ్మె కొనసాగుతూనే ఉందని, నిన్న మంత్రులు బృందంతో జరిగిన చర్చలు విఫలం కావడంతో వారు అడుగుతున్నటువంటి ప్రధానమైన డిమాండ్లు కనీస వేతనం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ వాటిని చర్చించకుండా మేము అన్ని చేసాము మీరు విధుల్లో చేరకపోతే వేరే వాళ్లను తీసుకుంటామని బెదిరించడం చాలా దుర్మార్గమన్నారు. మీరు ఎప్పుడైతే ప్రధానమైన డిమాండ్లు పరిష్కరిస్తారో అప్పుడు సమ్మె విరమింప చేస్తారన్నారు. లేనిపక్షంలో మరింత ఉధృతంగా సమ్మె కొనసాగుతుందని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు అనురాధ, రూప, లలితమ్మ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం. మల్లికార్జున , గంగాధర, మరియు అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర గ్రామీణ అభివృద్ధి కమిటీలో చోటు తగ్గించుకున్న సర్పంచ్ కరుణాకర్ గౌడ్

విశాలాంధ్ర - గుడిబండ : మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ గ్రామపంచాయతీ సర్పంచ్ కరుణాకర్ గౌడ్ సుస్థిర గ్రామీణ అభివృద్ధి కమిటీలో చోటు దక్కింది.ఈ సందర్భంగా తిరుపతిలో జరిగే సుస్థిర గ్రామీణ అభివృద్ధి, ఆరోగ్య ప్రణాళిక విభాగానికి సంబంధించి జరిగే సమావేశానికి ఎంపికయ్యారు.ఈ నెల 18 నుండి 20వ తేదీ వరకు జరిగే సమావేశంలో సర్పంచ్ కరుణాకర్ గౌడ్ పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు.